100 అడుగుల రోడ్డు విస్తరించేదెప్పుడు?

జేఎన్‌టీయూ టు ప్రగతినగర్ వరకు ప్రయాణం నరకమే

- గుంతలమయంగా రహదారి
- వాహనదారులకు తప్పని తిప్పలు
- పంక్చర్లు సర్వసాధారణం
- వర్షాకాలంలో రాకపోకలు మరింత ఇబ్బంది
- పట్టించుకోని అధికారులు


హెచ్ఎంటీహిల్స్ వద్ద ధ్వంసమైన మ్యాన్‌హోల్


అడ్డగుట్ట సొసైటీ ఐసీఐసీఐ బ్యాంకు వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంత


హెచ్ఎంటీహిల్స్ మెడ్‌ప్లస్ వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంత

హైదర్‌నగర్, జూన్ 18(హైదర్‌నగర్) : జేఎన్‌టీయూ నుంచి ప్రగతినగర్ దూరం మూడు కిలోమీటర్లు. ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు నరక యాతన అనుభవిస్తున్నారు. జేఎన్‌టీయూ సర్కిల్ నుంచి ఆదిత్యానగర్ ట్రాఫిక్ సిగ్నల్ వరకు.. ప్రగతినగర్ వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు వన్ వే ఏర్పాటు చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఈ రోడ్డు గుంతల మయంగా మారింది. ఇక వర్షం పడిందంటే రాకపోకలు సాగించడం కష్టసాధ్యం. ఈ ప్రాంతాల్లో పదుల సంఖ్యలో గేటెడ్ కమ్యూనిటీలు, వందల సంఖ్యలో అపార్ట్‌మెంట్స్ వెలిశాయి. దీంతో వాహనాల సంఖ్య కూడా పెరిగింది.

శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ రెండు నియోజకవర్గాల పరిధిలో ఈ రోడ్డు ఉంది. ఈ మార్గంలో రెండు ఫ్లై ఓవర్లు వేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అసెంబ్లీలో ప్రస్తావించినా కార్యరూపం దాల్చలేదు. దశాబ్దం క్రితమే ఈ రోడ్డును 80 అడుగుల మేర విస్తరణకు పూనుకోగా అనేక ఇళ్లు తొలగించాల్సి ఉండగా.. కొందరు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. ఇప్పుడు 100 అడుగుల రోడ్డు విస్తరించడమా? లేక రెండు ఫ్లై ఓవర్లు నిర్మించడమో చేపట్టాల్సి ఉంది.


ఆదిత్యానగర్ ప్రసాద్ హాస్పిటల్స్ వద్ద కంకర తేలిన రోడ్డు

- అడ్డగుట్ట సొసైటీ, హెచ్ఎంటీహిల్స్, ఆదిత్యానగర్ ప్రాంతాల్లో యూ టర్న్‌లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్ల క్రితం ఆదిత్యానగర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడంతో ప్రగతినగర్ నుంచి రాకపోకలు సాగించే వాహనాలతో పాటు నిజాంపేట్ రోడ్డు, శంషీగూడ నుంచి తులసీనగర్ మీదుగా వచ్చే వాహనాలతో రద్దీ అధికమవుతోంది. ఇక అడ్డగుట్ట సొసైటీ, సమతానగర్ జీవన్ స్కూల్ ప్రాంతాల్లో గుంతలు పడి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. ఈ మార్గంలో వాహనాలకు పంక్చర్లు పడుతుండటం సర్వసాధారణమైంది. వీధి లైట్లు లేకపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.


సహస్ర ఘటాభిషేక పూజలో పాల్గొన్న భక్తులు

కనుల పండువగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి 32వ వార్షికోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వేడుకలకు హాజరయ్యారు.

నేడు ఎమ్మెల్యే నల్లచెరువు పరిశీలన

కూకట్‌పల్లి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం ఉదయం 9 గంటలకు నల్లచెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పేర్కొంది. నల్లచెరువు పరిశీలన అనంతరం కూకట్‌పల్లి డివిజన్‌కు సంబంధించిన సమస్యలపై కూకట్‌పల్లికి చెందిన అన్ని శాఖల అధికారులతో మెట్రో వెనుక ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తారని వెల్లడించింది.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 23, బెండ 35, పచ్చిమిర్చి 45, బజ్జీ మిర్చి 23, కాకర 38, బీర 45, క్యాబేజీ 16, బీన్స్ 55, క్యారెట్ 40, గోబి పువ్వు 23, దొండ 18, చిక్కుడు 75, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 23, దోస 18, సొర 15, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 26, మామిడికాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 28, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 24-30, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

హైదర్‌నగర్,జూన్18(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిన్ వెస్ట్రన్‌హిల్స్ సొసైటీ, అడ్డగుట్ట, సమతానగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో గురువారం పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అభివృద్ధి పనులకు శంకుస్థాన చేయనున్నారు. హైదర్‌నగర్ డివిజన్‌లో సుమారు రూ.1.20కోట్లతో పార్కుల్లో అభివృద్ధి పనులకు, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సీసీరోడ్ల కోసం శంకుస్థాపన చేస్తారు.

ఉద్యోగం లేదన్న బాధ కుంగదీసింది

- ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య



హైదర్‌నగర్, జూన్18 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం పోవడం.. మంచి జాబ్ దొరకడం లేదని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్సై ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-7లో స్నేహితుడితో కలిసి ఖమ్మం జిల్లా ములకలపల్లి మండలం పునుస్‌గూడెం గ్రామానికి చెందిన పీ గోపికృష్ణ(26) నివాసం ఉంటున్నాడు. ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్న గోపికృష్ణ నెల క్రితం ఉద్యోగం పోయింది. ఇటీవల స్వగ్రామానికి వెళ్లి మంగళవారం తిరిగొచ్చాడు. బుధవారం మధ్యాహ్నం స్నేహితుడు మౌలాలి బయటకు వెళ్లిన సమయంలో తన గదిలో లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసున్నాడు. బయటి నుంచి వచ్చిన మౌలాలి... గోపికృష్ణ విగతజీవిగా చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు రాసిన సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. అందులో తన మరణానికి ఎవరూ కారణం కాదని, బాధ భరించలేక చనిపోతున్న అని అందులో రాసి రాసి ఉందని తెలిసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం

- ఎమ్మెల్యే కృష్ణారావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనుల్లో కాలనీల అసోసియేషన్లు, ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ డివిజన్‌లో చేపట్టాల్సిన పనులు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు బుధవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం కేపీహెచ్‌బీ వార్డు కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు, కాలనీల అసోసియేషన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్, అర్బన్ బయోడైవర్సిటీ, ఎలక్ట్రికల్, వైద్య ఆరోగ్య శాఖ, జలమండలి అధికారులతో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టనున్న వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డు స్థలాలు అమ్ముకుంటుంటే కాలనీల అసోసియేషన్లు పట్టించుకోకపోతే ఎలా ? మీ భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ప్రాధాన్య క్రమంలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఎలక్ట్రికల్, వాటర్, పార్కులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కేపీహెచ్‌బీలో 100 పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. నిర్వాహణ లేక ఓపెన్ జిమ్‌లు, పిల్లలు ఆడుకునే పరికరాలు పాడైపోయాయని అన్నారు. నందమూరి తారకరామావు పేరుతో పాఠశాల నిర్మించేందుకు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ముందుకు వచ్చినా కలెక్టర్ అనుమతులు ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కావడం లేదన్నారు. అభివృద్ధి పనులకు అడుగు అడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్, అధికారులు ఈఈ రాజేష్, డీఈఈ శంకర్, ఏఈ రంజిత్, ఏఎంఓహెచ్ కార్తీక్, ఎస్ఆర్‌పీ శ్రీనివాస్, జలమండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, డా.దివ్య, ఏఎన్ఎం రోజా, యూబీడీ విజయారాణి, ఎంటమాలజీ ఏఈ సోనీ తదితరులు పాల్గొన్నారు.



చదువుల జ్యోతికి సత్కారం

కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 466/470 మార్కులు సాధించిన జ్యోతిని బుధవారం ప్రిన్సిపాల్ వెంకటయ్య శాలువాతో సత్కరించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి)


శ్రీరాంనగర్‌లో అధికారులతో కలిసి పర్యటిస్తున్న రాగం

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- కార్పొరేటర్ రాగం నాగేందర్

గచ్చిబౌలి, జూన్ 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ శ్రీరాంనగర్ కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యమైన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణ అధ్వానంగా ఉందని, డ్రైనేజీ సమస్య రోజురోజుకూ జటిలమవుతుందన్నారు. నాగేందర్ యాదవ్ స్పందించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్లు వేసేందుకు ప్రయత్నాలు చేస్తానన్నారు. పారిశుధ్య, డ్రైనేజీ, సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇంజనీర్లు దుర్గాప్రసాద్, శ్రీనివాస్, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికే రోడ్ల విస్తరణ

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జెడ్‌సీ అపూర్వ చౌహాన్, కార్పొరేటర్లు

హైదర్‌నగర్, జూన్18(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం కలిగించేందుకు రోడ్ల విస్తరణ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల పరిధిలోని ఉషముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు, ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 అడుగుల రోడ్డు విస్తరణ, బాగ్ అమీర్ పెట్రోల్ బంక్ నుంచి హైదర్‌నగర్ మహేంద్ర షోరూమ్ వరకు జాతీయ రహదారి పక్కనున్న సర్వీస్ రోడ్డు పునరుద్ధరణ పనులను జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఉషాముళ్లపూడి కమాన్ నుంచి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇక్కడు పడుతున్నారని తెలిపారు. కాగా వంద అడుగుల రోడ్డు విస్తరణ జరుగుతోందన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా విద్యుత్ స్తంభాలను మార్చి, రోడ్డు డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. బాగ్ అమీర్‌పెట్రోల్ బంక్ నుంచి హైదర్‌నగర్ మహేంద్ర షోరూమ్ వరకు సర్వీస్‌రోడ్డును పునరుద్ధరించాలన్నారు. హైదర్‌నగర్ మిత్రాహిల్స్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, టౌన్‌ప్లానింగ్ సిటీప్లానర్ గణపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్దన్, ఏఈలు రాజీవ్, శ్రావణి, నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవికుమార్, గురువారెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ జనప్రియ, ఏఈ దయానంద్, ఏడీఈ లైన్స్ మధుకర్, ఏఈ కిరణ్‌కుమార్, స్ట్రీట్ లైట్స్ డీఈ స్వప్న, ఎంహెచ్ శ్రీనివాస్, ఎస్ఆర్‌పీ నాయక్, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.


రాందేవ్‌రావు ఆస్పత్రిలో మార్చురీ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, రాందేవ్‌రావు కుమారుడు విక్రమ్‌దేవ్‌రావ్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

మార్చురీ యూనిట్ ప్రారంభం

హైదర్‌నగర్,జూన్18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు ఆస్పత్రిలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూ.10లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మార్చురీ యూనిట్‌ను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి రాందేవ్‌రావు కుమారుడు విక్రమ్‌దేవ్‌రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆస్పత్రుల్లో మాత్రమే ఉండే మార్చురీ యూనిట్ రామ్‌దేవ్‌రావు ఆస్పత్రిలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. రోటరీ క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. రాందేవ్‌రావు ఆస్పత్రిలో అన్ని రకాల వైద్యసేవలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ డిస్ట్రిక్ గవర్నర్ శరతత్‌చౌదరి, చారటర్ అధ్యక్షుడు కిలారు వేణుబాబు, అధ్యక్షుడు శ్రీనివాసరావు, సెక్రటరీ శివరామకృష్ణ, డైరెక్టర్ కమ్యూనిటీ సర్వీసెస్ విజయ్ భాస్కర్, డాక్టర్ యోబు, నాయకులు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి


డీఈఓకు వినతి పత్రంను అందజేస్తున్న మహేష్‌కుమార్ యాదవ్ తదితరులు

మియాపూర్, జూన్18(ఆంధ్రజ్యోతి): మాదీనగూడ ప్రభుత్వ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని హఫీజ్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు మహేష్‌కుమార్‌యాదవ్ కోరారు. బుధవారం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కురిసిన వర్షానికి తరగతి గదుల్లోకి వర్షం నీరు చేరిందన్నారు. పాత భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని విన్నవించారు. కార్యక్రమంలో రమణయ్య, సురేష్‌కుమార్, సత్యానారాయణ, కుమార్, శివ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు



చందానగర్ జూన్18, (ఆంధ్రజ్యోతి): శివాజీనగర్ కట్టమైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నారు. యేటా విశేష పూజలు చేస్తుండగా.. ఈ ఏడాది కూడా నిత్య పూజలు నిర్వహిస్తారు.11 ఏళ్ల క్రితం అమ్మవారికి గుడిని ఉరిటి వెంకట్రావు నిర్మించగా.. అయనే ధర్మకర్తగా ఉండి పూజలు చేస్తున్నారు.


స్టేడియం ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్, చెత్తను ఏరివేసిన క్రీడాకారులు

ప్లాస్టిక్ రహితంగా గచ్చిబౌలి స్టేడియం

- ప్రతి నెలా చెత్త ఏరివేత కార్యక్రమం
- పరిపాలనాధికారి కె. మధు

గచ్చిబౌలి, జూన్ 18 (ఆంధ్ర జ్యోతి): గచ్చిబౌలి బాలయోగి స్టేడియాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, క్రీడాకారులు, సందర్శకులు తమతో సహకరించాలని స్టేడియం పరిపాలనాధికారి కె. మధు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, సందర్శకులతో కలిసి స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, క్యారీ బ్యాగులు, ఇతర చెత్తాచెదారాన్ని ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం జీహెచ్ఎంసీ ఆటో కార్మికులకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్లాస్టిక్ వడకం వల్ల కలిగే అనార్థాలను ఎవరూ ఆపలేరన్నారు. వాడకాన్నీ ప్రభుత్వం నిషేధించినా విచ్చల విడిగా ప్రజలు వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్టేడియంలోని శిక్షణకొచ్చే క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు వాడకాన్నీ పూర్తిగా తగించాలని కోరారు. ఇక నుంచి ప్రతీ నెల ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు క్రీడాకారులు సహకరించాలని కోరారు.

పారిశుధ్యం అధ్వానం

- గచ్చిబౌలి డివిజన్‌లో పేరుకుపోతున్న చెత్త
- దుర్వాసన, దోమలతో స్థానికుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

రాయదుర్గం, జూన్ 18(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. పారిశుధ్య కార్మికులు, అధికారుల నిర్లక్ష్యంతో పాటు ప్రజల బాధ్యతారాహిత్యంతో కాలనీల్లో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి, ఎన్టీఆర్‌నగర్, తండా, గౌలిదొడ్డి, కేశవనగర్, నానక్‌రాంగూడ, రాయదుర్గం, మధురానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం ముస్లిం బస్తీ ప్రాంతాల్లో చెత్తకుప్పలు పెద్ద ఎత్తున పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. రోడ్లపై చెత్త, వ్యర్థాలు ఉండటంతో దోమలు, ఈగల బెడద అధికంగా ఉంది. దోమల కాటుకు గురైన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసి నా స్పందన లేదని ఆయా కాలనీలవాసులు వాపోతున్నారు. వర్షాలు కురుస్తుండటంతో చెత్త కుళ్లిపోయి దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● డివిజన్ పరిధిలో రోజువారీగా జరగాల్సిన పారిశుధ్య పనులు జరగడం లేదని, దీంతో చెత్తకుప్పలు ఎక్కడికక్కడ పేరుకుపోతున్నాయని ప్రజలు చెబుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి పరిస్థితులు ఉన్నాయంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు. అయితే పారిశుధ్య అధికారులు వాదన మరోలా ఉంది. ప్రజలకు ఎంత అవగాహన కల్పించినా కొందరిలో మార్పు రావడం లేదని, కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తమ ఇళ్లలో వచ్చే చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు ఇవ్వకుండా రోడ్ల పక్కన వేస్తున్నారని చెబుతున్నారు.


ఓయూ కాలనీ రోడ్డులో..


రాయదుర్గం ముస్లింబస్తీలో పేరుకుపోయిన చెత్త

ఇళ్లలో ఉండలేకపోతున్నాం

గచ్చిబౌలి డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీలో రోజుల తరబడి చెత్త నిల్వ ఉంటుంది. దాని నుంచి వచ్చే దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నాం. ఓ వైపు దుర్వాసన, మరోవైపు దోమల విజృంభణతో అనారోగ్యాల బారిన పడుతున్నాం. అధికారులు స్పందించి పారిశుధ్య సిబ్బంది సక్రమంగా పనిచేసేలా చూడాలి. రోజూ చెత్తను తరలించాలి.

- నర్సింహారెడ్డి, గచ్చిబౌలి

ప్రజలు సహకరించాలి

డివిజన్ పరిధిలో చెత్తనిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటాం. కాలనీల్లో పర్యటించి సమస్యలు తలెత్తకుండా చూస్తాం. రోడ్ల వెంబడి చెత్త పేరుకుపోకుండా కార్మికులు ఎప్పటికప్పుడు తరలిస్తారు. చెత్తను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించినా వారిలో మార్పు రావడం లేదు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతోనే సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజలు కూడా సహకరించాలి.

- డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంఅండ్‌హెచ్‌ఓ, శేరిలింగంపల్లి సర్కిల్


విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జెడ్‌సీ అపూర్వ చౌహాన్, కార్పొరేటర్లు

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికే రోడ్ల విస్తరణ

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూన్18(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం కలిగించేందుకు రోడ్ల విస్తరణ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల పరిధిలోని ఉషముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు, ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 అడుగుల రోడ్డు విస్తరణ, బాగ్ అమీర్ పెట్రోల్ బంక్ నుంచి హైదర్‌నగర్ మహేంద్ర షోరూమ్ వరకు జాతీయ రహదారి పక్కనున్న సర్వీస్ రోడ్డు పునరుద్ధరణ పనులను జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఉషాముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇక్కడు పడుతున్నారని తెలిపారు. కాగా వంద అడుగుల రోడ్డు విస్తరణ జరుగుతోందన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా విద్యుత్ స్తంభాలను మార్చి, రోడ్డు డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. బాగ్ అమీర్‌పెట్రోల్ బంక్ నుంచి హైదర్‌నగర్ మహేంద్ర షోరూమ్ వరకు సర్వీస్‌రోడ్డును పునరుద్ధరించాలన్నారు. హైదర్‌నగర్ మిత్రాహిల్స్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, టౌన్‌ప్లానింగ్ సిటీప్లానర్ గణపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్దన్, ఏఈలు రాజీవ్, శ్రావణి, నిఖిల్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు మహాదేవ్, రవికుమార్, గురువారెడ్డి, ఎలక్ట్రికల్ డీఈ జనప్రియ, ఏఈ దయానంద్, ఏడీఈ లైన్స్ మధుకర్, ఏఈ కిరణ్‌కుమార్, స్ట్రీట్ లైట్స్ డీఈ స్వప్న, ఎఎంహెచ్ శ్రీనివాస్, ఎస్ఆర్‌పీ నాయక్, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కల్లు దుకాణంలో గొడవ.. ఒకరి మృతి

చందానగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కల్లు దుకాణంలో గొడవ ఓ వ్యక్తి మృతికి దారితీసింది. చందానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామానికి చెందిన పసుపు అమరేష్(31), స్నేహితుడు మాసన్‌పల్లి రాంచందర్‌తో కలిసి బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తూ లింగంపల్లి రైల్వే ప్లాట్‌ఫామ్‌పై ఉంటున్నారు. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో ఇద్దరూ కలిసి రైల్వే స్టేషన్ సమీపంలో గల కల్లు దుకాణం వద్దకు వెళ్లారు. అప్పటికే అక్కడ అమీన్‌పూర్ లింగమయ్యకుంటలో నివసిస్తున్న నీల, రేణుక కల్లు తాగుతున్నారు. అమరేష్‌ను చూసిన వీరు ఆడపడుచును ఎందుకు బైక్‌పై ఎక్కించుకెళ్లావని అతడిని కొట్టారు. బోరబండ పర్వత్‌నగర్‌కు చెందిన ఆదిత్య, చందులకు మహిళలు కాల్ చేయగా వారు వచ్చి అమరేష్‌ను ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో స్పృహ తప్పి పడిపోయాడు. రాంచందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలిని చేరుకొని 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరీక్షించి చనిపోయాడని నిర్ధారించారు. పోలీసులు నీల, రేణుక, ఆదిత్య, చందును అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- కార్పొరేటర్ రాగం నాగేందర్

గచ్చిబౌలి, జూన్ 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ శ్రీరాంనగర్ కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యమైన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం నిర్వహణ అధ్వానంగా ఉందని, డ్రైనేజీ సమస్య రోజురోజుకూ జటిలమవుతుందన్నారు. నాగేందర్ యాదవ్ స్పందించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్లు వేసేందుకు ప్రయత్నాలు చేస్తానన్నారు. పారిశుధ్య, డ్రైనేజీ, సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇంజినీర్లు దుర్గాప్రసాద్, శ్రీనివాస్, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

23న స్టేడియంలో అంతర్జాతీయ ఒలింపిక్స్ డే

గచ్చిబౌలి, జూన్ 18 (ఆంధ్ర జ్యోతి): అంతర్జాతీయ ఒలింపిక్స్ డే రన్ ఉత్సవాలు ఈనెల 23 నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో పెద్ద ఎత్తున జరగనున్నాయని గచ్చిబౌలి స్టేడియం పరిపాలనాధికారి కే మధు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ వేడుకల్లో క్రీడా కారులు, క్రీడాభిమానులు, తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. భారత ఒలింపిక్స్ అసోసియేషన్, తెలంగాణ క్రీడారంగం ఆధ్వర్యంలో లెటస్ మూవ్ అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 23 న ఒలింపిక్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు, అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు.



నేటి నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు

చందానగర్ జూన్18, (ఆంధ్రజ్యోతి): శివాజీనగర్ కట్టమైసమ్మ అమ్మ వారి బ్రహ్మోత్సవాలు గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నారు. యేటా విశేష పూజలు చేస్తుండగా.. ఈ ఏడాది కూడా నిత్య పూజలు నిర్వహిస్తారు. 11 ఏళ్ల క్రితం అమ్మవారికి గుడిని ఉరిటి వెంకట్రావు నిర్మించగా.. ఆయనే ధర్మకర్తగా ఉండి పూజలు చేస్తున్నారు.

ప్లాస్టిక్ రహితంగా గచ్చిబౌలి స్టేడియం

- ప్రతీ నెల చెత్త ఏరివేత కార్యక్రమం
- పరిపాలనాధికారి కే మధు

గచ్చిబౌలి, జూన్ 18 (ఆంధ్ర జ్యోతి): గచ్చిబౌలి బాలయోగి స్టేడియాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, క్రీడాకారులు, సందర్శకులు సహకరించాలని స్టేడియం పరిపాలనాధికారి కే మధు పిలునిచ్చారు. బుధవారం ఉదయం క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, సందర్శకులతో కలిసి స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, క్యారీ బ్యాగులు, ఇతర చెత్తాచెదారాన్ని ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం జీహెచ్ఎంసీ ఆటో కార్మికులకు ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్లాస్టిక్ వడకం వల్ల కలిగే అనార్థాలను ఎవరూ ఆపలేరన్నారు. వాడకాన్నీ ప్రభుత్వం నిషేధించినా విచ్చల విడిగా ప్రజలు వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్టేడియంలోని శిక్షణకొచ్చే క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు వాడకాన్నీ పూర్తిగా తగించాలని కోరారు. ఇక నుంచి ప్రతీ నెల ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు క్రీడాకారులు సహకరించాలని కోరారు.


స్టేడియం ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్, చెత్తను ఏరివేసిన క్రీడాకారులు

ఉద్యోగం లేదన్న బాధ కుంగదీసింది

- ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య


గోపికృష్ణ మృతదేహం

హైదర్‌నగర్, జూన్18 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం పోవడం.. మంచి జాబ్ దొరకడం లేదని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్యహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్సై ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-7లో స్నేహితుడితో కలిసి ఖమ్మం జిల్లా ములకలపల్లి మండలం పునుస్ గూడెం గ్రామానికి చెందిన పీ గోపికృష్ణ(26) నివాసం ఉంటున్నాడు. ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్న గోపికృష్ణ నెల క్రితం ఉద్యోగం పోయింది. ఇటీవల స్వగ్రామానికి వెళ్లి మంగళవారం తిరిగొచ్చాడు. బుధవారం మధ్యాహ్నం స్నేహితుడు మౌలాలి బయటకు వెళ్లిన సమయంలో తన గదిలో లుంగీతో ఉరివేసుకుని ఆత్యహత్య చేసున్నాడు. తిరిగొచ్చిన మౌలాలి... గోపికృష్ణ విగతజీవిగా చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. మృతుడు రాసిన సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. అందులో తన మరణానికి ఎవరూ కారణం కాదని, బాధ భరించలేక చనిపోతున్న అని అందులో రాసి రాసి ఉందని తెలిసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

మార్చురీ యూనిట్ ప్రారంభం

హైదర్‌నగర్,జూన్18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు ఆస్పత్రిలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూ.10లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మార్చురీ యూనిట్‌ను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి రాందేవ్‌రావు కుమారుడు విక్రమ్‌దేవ్‌రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆస్పత్రుల్లో మాత్రమే ఉండే మార్చురీ యూనిట్ రామ్‌దేవ్‌రావు ఆస్పత్రిలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. రోటరీ క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. రాందేవ్‌రావు ఆస్పత్రిలో అన్ని రకాల వైద్యసేవలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ డిస్ట్రిక్ గవర్నర్ శరత్‌చౌదరి, చారటర్ అధ్యక్షుడు కిలారు వేణుబాబు, అధ్యక్షుడు శ్రీనివాసరావు, సెక్రటరీ శివరామకృష్ణ, డైరెక్టర్ కమ్యూనిటీ సర్వీసెస్ విజయ్ భాస్కర్, డాక్టర్ యోబు, నాయకులు సంజీవరెడ్డి, ఎండి ఇబ్రహీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


రాందేవ్‌రావు ఆస్పత్రిలో మార్చురీ యూనిట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, రాందేవ్‌రావు కుమారుడు విక్రమ్‌దేవ్‌రావ్, కార్పొరేటర్ శ్రీనివాసరావు

అసంపూర్తిగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు




ప్రాథమిక పాఠశాల, కొత్త పాఠశాల కోసం చేపడుతున్న పనులు

- రోడ్డు విస్తరణలో గచ్చిబౌలి ప్రాథమిక పాఠశాల తరగతి గదుల కూల్చివేత
- తాత్కాలికంగా ఉన్నత పాఠశాలలో నాలుగు గదుల కేటాయింపు
- ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపోని దుస్థితి
- ఇబ్బందుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు
- ప్రస్తుతానికి మధ్యాహ్న భోజన సదుపాయం లేనట్లే?

గచ్చిబౌలి, జూన్ 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణలో గచ్చిబౌలి ప్రాథమిక పాఠశాలను కూల్చివేశారు.. కానీ చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయానికొస్తే.. ప్రాథమిక పాఠశాల భవనంలో 16 తరగతి గదులున్నాయి. గచ్చిబౌలి, చౌరస్తా నుంచి కొండాపూర్ రోడ్డు విస్తరణ పనులు కోసం 10 తరగతి గదులను కూల్చివేశారు. దీంతో పాటు రెండు అంగన్‌వాడీల గదులను సైతం కూలగొట్టారు.

ప్రస్తుతం ఈ పాఠశాలలో 550 మంది విద్యార్థులున్నారు. కొత్తగా అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయి. ఇప్పటికే బడిబాట పేరిట బడీడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమాలు కూడా ముమ్మరంగా కొనసాగుతోంది. దీంతో విద్యార్థుల సంఖ్య 600 దాటవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం అయితే వారందరికీ సరిపడా తరగతి గదులులేవు. మధ్యాహ్న భోజనం కూడా సిద్ధం చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. వంట గది, స్టోర్ రూమ్ కోసం గదులు లేవని సిబ్బంది వాపోతున్నారు. ఇలా అయితే విద్యార్థుల చదువులు ఎలా సాగుతాయని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే తాత్కాలికంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. అయితే పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించారు.

షెడ్లు వేస్తున్నాం

ప్రాథమిక పాఠశాలను రోడ్డు విస్తరణలో కూల్చివేశారు. తాత్కాలికంగా ఇదే ప్రాంతంలో ఉన్న ఒక ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల నిర్వహణ కోసం తాత్కాలికంగా నాలుగు గదులను ఏర్పాటు చేశాం. మరో రెండు గదులు వరకు షెడ్లు వేసే ప్రయత్నాల్లో ఉన్నాం. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని కావాల్సిన అన్ని ఏర్పాటు చేస్తున్నారు. అలాగే కూలగొట్టిన రెండు అంగన్‌వాడీలకు కూడా ఇదే ఉన్నత పాఠశాలలోనే చేరో ఒక గది కేటాయించాం.

వెంకటయ్య ఎంఈఓ శేరిలింగంపల్లి

వివాహితను రక్షించిన పోలీసులు

మియాపూర్ జూన్ 18 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలున్న వివాహిత ఆత్మహత్యాయత్నానికి యత్నించగా పోలీసులు సకాలంలో స్పందించి సురక్షితంగా కాపాడారు. వారి కథనం ప్రకారం.. సికింద్రాబాద్ కు చెందిన మహిళకు ముగ్గురు పిల్లలు. జూబ్లీహిల్స్‌లోని ఓ ఇంట్లో కేర్ టేకర్. కొంతకాలంగా తీవ్రమైన తలనొప్పితో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో మానసికంగా కుంగిపోయింది. బుధవారం మియాపూర్ ప్రాంతంలోని చర్చికి ప్రార్థన నిమిత్తం వచ్చింది. అనంతరం హఫీజ్ పేట రైల్వే స్టేషన్ ప్రాంతానికి వెళ్లి తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసింది. ఒకసారి తన పిల్లలను చూపించాలని తాను ఆత్మహత్య చేసుకుంటానని వారికి చెప్పడంతో 100కు ఫోన్ చేశారు. సీఐ క్రాంతి కుమార్ మియాపూర్ పెట్రోల్ వన్ మొబైల్ టీం తక్షణం అప్రమత్తమై ఆమె కాల్ సిగ్నల్స్ ఆధారంగా ఉన్న చోటు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కౌన్సెలింగ్ నిర్వహించి ఇంటికి పంపారు.

పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని వినతి

మియాపూర్, జూన్18(ఆంధ్రజ్యోతి): మాదీనగూడ ప్రభుత్వ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని హఫీజ్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు మహేష్‌కుమార్‌యాదవ్ కోరారు. బుధవారం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కురిసిన వర్షానికి తరగతి గదుల్లోకి వర్షం నీరు చేరిందన్నారు. పాత భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని విన్నవించారు. కార్యక్రమంలో రమణయ్య, సురేష్‌కుమార్, సత్యనారాయణ, కుమార్, శివ తదితరులు ఉన్నారు.

బోనాల ఉత్సవ నిధుల కోసం 25లోగా దరఖాస్తు చేసుకోండి



●ఆలయ కమిటీలకు ఎమ్మెల్యే వివేకానంద్ సూచన

కుత్బుల్లాపూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : బోనాల ఉత్సవాల నిర్వహణ నిధుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు. రాబోయే ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించే బోనాల జాతరకు ప్రభుత్వం నుంచి ప్రతి యేటా ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నిర్వహించే ఉత్సవాలకు గుర్తింపు కలిగిన ఆలయ కమిటీలు ఈ నెల 25వ తేదీ వరకు చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుతో పాటు కమిటీ లెటర్ ప్యాడ్, బ్యాంక్ ఖాతా, సభ్యుల ఆధార్‌కార్డు జిరాక్స్, ఆలయానికి సంబంధించిన 3 ఫొటోలు, ప్రతీ కాపీపై కమిటీ స్టాంప్ ముద్రించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామన్నారు.



లబ్ధిదారుడికి ఎల్‌ఓసీని అందజేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి తోడ్పాటు

● కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

కుత్బుల్లాపూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : నిరు పేదల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పాటు అందిస్తోందని కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీకి చెందిన రామచందర్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నా రు. ఆర్థిక పరిస్థితి సరిగా లేక పోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆశ్రయించగా రామ చందర్‌కు మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి హాయ నిధి నుంచి రూ. 2 లక్షలు మంజూరు చేయించారు. కాగా, బుధవారం చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అందజేశారు. కార్యక్రమంలో సిద్దిక్, చెక్కా సురేష్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలను కూల్చి వేయిస్తున్న రెవెన్యూ అధికారులు

అక్రమ నిర్మాణాల కూల్చివేత

గాజులరామారం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో బుధవారం నేల మట్టం చేశారు. గాజులరామారం ప్రభుత్వ సర్వే నెంబరు 307లో 5 గదులను, 2 బేస్‌మెంట్లను, ఒక ప్రహరీని కూల్చివేసినట్టు ఆర్ఐ కలీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల ను కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపట్టేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

భూకబ్జాలకు పాల్పడుతున్న నలుగురిపై కేసు

జీడిమెట్ల, జూన్18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారంలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జాచేసి విక్రయిస్తున్న నలుగురిపై జగద్గిరిగుట్ట పోలీసులు కేసులు నమోదు చేశారు. కుత్బుల్లాపూర్ మండల ఇన్‌చార్జి తహసీల్దార్ జె.స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ తెలిపారు. గాజులరామారం సర్వే నెంబర్ 30లో రౌడీషీటర్ నర్సింహ, రాజు, రాజేంద్ర, 342 సర్వే నెంబర్ శ్యామ్ మరికొందరితో కలిసి ప్రభుత్వ భూములను కబ్జాచేసి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. రెవెన్యూ అధికారులు అనేక మార్లు కూల్చివేతలు చేపట్టిన తిరిగి అదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారు. అనేక సార్లు రెవెన్యూ అధికారులపై కూడా దాడికి తెగబడ్డారు. స్థానికంగా రౌడీయిజం చెలాయిస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే నర్సింహ మీద జగద్గిరిగుట్ట పీఎస్‌లో రౌడీషీట్ ఉంది. మిగిన శ్యామ్, రాజు, రాజేందర్‌లపై కూడా రౌడీషీట్‌తో పాటు పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు. నలుగురినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని సీఐ నర్సింహ తెలిపారు.

పార్కు స్థలంలో అక్రమ పార్కింగ్ తొలగింపు

●బీజేపీ నేత వినతికి స్పందించిన కమిషనర్

నిజాంపేట్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ సర్వే నెంబరు 178, 179ల్లో ప్రగతి స్కూల్‌ను ఆనుకొని ఉన్న 3 ఎకరాల పార్కు స్థలంలో ఆక్రమణలను తొలగించి, ఆ స్థలాన్ని ప్రజల అవసరాల కోసం అందుబాటులోకి తీసుకురావాలని బుధవారం బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ తదితరులు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీని కలిసి విజ్ఞప్తి చేశారు. పార్కు స్థలంలో ప్రగతి స్కూల్ యాజమాన్యం తమ వాహనాలను పార్కింగ్ చేయ డంతో పాటు స్కూల్ ప్లే గ్రౌండ్‌గా వినియోగిస్తోందని, స్కూల్ సామగ్రిని డంప్ చేస్తోందని, అక్రమ నిర్మాణాలు చేపట్టి వాటిని డ్రైవర్ల నివాసంగా వినియోగిస్తు న్నారని, ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరుతూ వారు కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇదే సమస్యపై గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో బుధవారం నిరసన తెలిపి అనంతరం కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా, వీరి వినతికి స్పందించిన కమిషనర్ వెంటనే అధికారులను పంపించి, అక్రమ పార్కింగ్‌ను తీసి వేయించడంతో పాటు, పార్కు గేటులకు తాళాలు వేయించారు. అదే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారులు స్విమింగ్‌పూల్‌ను పరిశీలించడంతో పాటు పార్కు స్థలంలో వెలిసిన అన్ని నిర్మాణాలను పరిశీలించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అరుణ్‌రావు, చందూ, ముఖేష్, ఎల్లా స్వామి, అశోక్, దశరథ, శ్రీకాంత్‌లు ఉన్నారు.

ప్రమాదకరంగా సైడ్ బర్మ్

కుత్బుల్లాపూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్‌లోని హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి సమీపంలో రోడ్డు సైడ్ బర్మ్ ప్రమాదకరంగా మారింది. చింతల్‌లోని ఎల్లమ్మ ఆలయం నుంచి వచ్చే వాహనదారులు బాలానగర్ వైపు మళ్లే వైపు రోడ్డు పక్కన ఒక ఫీటు లోతులో సైడ్ బర్మ్ ఉందని, వేగంగా వచ్చే వాహనదారులు అదుపుతప్పి అక్కడ పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. అలాగే, రాత్రి సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు సమానంగా సీసీ వేయించాలని, కనీసం మట్టినైనా పోయించాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.



చింతల్‌లో ప్రమాదకరంగా ఉన్న సైడ్ బర్మ్

సర్వీస్ రోడ్డుపై అక్రమ పార్కింగ్

నిత్యం ట్రాఫిక్ అవస్థలు

పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్/కుత్బుల్లాపూర్/జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 44వ నంబర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్డు అక్రమ పార్కింగ్‌లకు అడ్డాగా మారింది. వ్యాపార సముదాయాలు నిర్మించే ముందు పార్కింగ్, సెట్‌బ్యాక్‌లు ఉంటేనే టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇస్తారు. అయితే సుచిత్ర నుంచి కొంపల్లి వరకు గల సర్వీస్ రోడ్డులో సగానికి పైగా వ్యాపార సముదాయాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడం విడ్డూరం. షాపింగ్‌లకు వచ్చే వాహన దారులు వాహనాలను సర్వీస్ రోడ్డులో నిలుపుతుండటంతో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. అత్యవసర పరిస్థితిలో ద్విచక్ర వాహనదారుడెవరైనా వాహనంతో రోడ్డు పక్కన నిల్చుంటే చాలు ఫొటోలు తీసే ట్రాఫిక్ పోలీసులు.. ఇలా రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేసినా పట్టించుకోకపోవడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధి అధికారులు స్పందించి అక్రమ పార్కింగ్‌ను అరికట్టాలని స్థానికులు, పలువురు వాహనదారులు కోరుతున్నారు.



పిస్తా హౌస్ ఎదురుగా వాహనాల పార్కింగ్



పేట్‌బషీరాబాద్ ఎస్‌బీఐ ఎదురుగా..



డీ-మార్ట్ వద్ద రోడ్డుపై నిలిపిన వాహనాలు

అపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం

●సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది ● తప్పిన ప్రాణనష్టం



ప్రమాదం జరిగింది ఈ అపార్టుమెంట్‌లోనే..



కాలిపోయిన నెం. 101 ఫ్లాట్

నిజాంపేట్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లోని హిల్‌టాప్ అపార్టుమెంట్‌లోని ఫ్లాట్ నెం.101లో బుధవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పై అంతస్తుల్లో చిక్కుకున్న 60 మంది..

హిల్‌టాప్ అపార్టుమెంట్‌లో మొత్తం ఐదు అంతస్తులు, 20 ఫ్లాట్లు ఉన్నాయి, దాదాపు 60 మంది నివాసం ఉంటున్నారు. మొదటి అంతస్తులోని ఫ్లాట్‌నెం. 101లో రాబర్ట్, లావణ్య దంపతులు మూడేళ్ల క్రితం కొనుగోలు చేసి నివాసం ఉంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన రాబర్ట్ బుధవారం తెల్లవారుజామున ఇంటి నుంచే విధులు నిర్వహిస్తుండగా, అతని భార్య నిద్రలో ఉన్నారు. 3.30 ప్రాంతంలో ఒక్కసారి ఇంట్లో మంటలు వచ్చి ఏసీతో పాటు ఫ్లాట్ మొత్తం వ్యాపించాయి. ఇంట్లో మంటలు వచ్చిన వెంటనే రాబర్ట్, లావణ్య దంపతులు బయటకు పరుగు తీశారు. మొదటి అంతస్తులో మంటలు వస్తుండటంతో పై అంతస్తుల్లో ఉంటున్న సుమారు 60 మంది కిందికి రాలేని పరిస్థితి ఏర్పడింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కూకట్‌పల్లి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది 40 నిమిషాల వ్యవధిలో అపార్టుమెంట్ వద్దకు చేరుకున్నారు. డీఏ సెట్ ధరించిన ఫైర్ సిబ్బంది అపార్టుమెంట్‌లోకి వెళ్లి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించగా, మెట్ల వద్ద కమ్ముకున్న పొగ, ఎగసి వస్తున్న మంటల కారణంగా వీలు కాలేదు. దీంతో వారందరినీ టెర్రస్ పైకి తీసుకెళ్లి ఒక చోట ఉంచి, మంటలను పూర్తిగా అదుపు చేశాక సురక్షితంగా అందరినీ కిందికి తీసుకొచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉంటుందని ఇంటి యజమాని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయట పడ్డాం

● ఇంటి యజమాని రాబర్ట్

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన నేను తెల్లవారుజామును ఇంటి నుంచే విధులు నిర్వహిస్తున్నా. 3.30 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. వెంటనే నా భార్యను నిద్రలేపా. ఇద్దరం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, చేతికి దొరికిన ఒక్క బ్యాగ్‌ను తీసుకొని బయటకు పరుగుతీశాం. మూడేళ్ల క్రితం ఈ ఫ్లాట్‌ను కొనుగోలు చేశాం. రూ. 20 లక్షల వెచ్చించి ఫర్నీచర్‌ను ఏర్పాటు చేసుకున్నాం. రూ.2 లక్షల నగదుతో పాటు ఇంట్లో ఉన్న వస్తువులన్నీ కాలిపోయాయి. సుమారు రూ. 70 వేల విలువైన బంగారం పోయింది. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో వచ్చి మంటలను ఆర్పివేయడం, గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకోలేదు. లేకపోతే అపార్టుమెంట్ మొత్తానికి ప్రమాదం జరిగి ఉండేది.



శ్రీశైలంగౌడ్‌ను కలిసిన మహాదేవపురం కాలనీ అసోసియేషన్ సభ్యులు

రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

గాజులరామారం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్ మహాదేవపురం కాలనీలో నెలకొన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. రెవెన్యూ మంత్రి, అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేదుకు కృషి చేస్తానని వారికి శ్రీశైలంగౌడ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ దుగ్యాల ప్రసాద్, సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు అందజేస్తున్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యం

పేట్‌బషీరాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్‌శేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని గాంధీనగర్, నందానగర్, రంగారెడ్డినగర్, గురుమూర్తినగర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా సామగ్రితో పాటు విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. కార్య క్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రమాదాలు జరుగుతున్న డివైడర్ ఇదే..

డివైడర్‌కు రేడియం స్టిక్కర్ వేయించాలి

కుత్బుల్లాపూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి మున్సిపల్ కార్యాలయం... అక్కడి నుంచి చింతల్ వైపు వెళ్లే రోడ్డును అధికారులు వెడల్పు చేయించి మధ్యలో డివైడర్‌ను కట్టించారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ వెంకటేశ్వరనగర్ నాలా సమీపంలో డివైడర్ ముగింపు ఉంది. అయితే కుత్బుల్లాపూర్ నుంచి వచ్చే వాహనదారులు చింతల్ వైపు వెళ్తూ రాత్రి సమయంలో డివైడర్ కన్పించక ప్రమాదాల బారిన పడుతున్నారు. మూల మలుపు ఉండటం కూడా ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారమవుతోందని, డివైడర్‌కు రేడియం స్టిక్కర్ వేయించి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



రాజేష్‌ను సన్మానించిన జలమండలి జీఎం మాధవి తదితరులు

ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడే గుర్తింపు

● జలమండలి డీజీఎం రాజేష్

పేట్‌బషీరాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ జల మండలి కార్యాలయంలో చింతల్ డీజీఎంగా పని చేస్తున్న ఎస్.రాజేష్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీలోని జలమండలి కార్యాలయంలో బుధవారం ఆయనకు వీడ్కోల్ సమావేశం ఏర్పాటు చేశారు. రాజేష్‌ను కుత్బుల్లాపూర్ జీఎం మాధవి, సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం డీజీఎం రాజేష్ మాట్లాడుతూ, 2020లో డీజీఎంగా పదోన్నతి పొంది చింతల్ డీజీఎంగా బాధ్యతలు నిర్వర్తించానని, ప్రస్తుతం డివిజన్-3 (షేక్‌పేట)కు బదిలీ అయ్యానని తెలిపారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, పరిష్కరించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో డీజీఎంలు, మేనేజర్లు, సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

జోగులాంబ అమ్మవారి ఆలయానికి 27న మెట్రో డీలక్స్ బస్సు ప్రారంభం

● టిక్కెట్ ధర పెద్దలకు రూ. 1200, పిల్లలకు రూ. 600

జీడిమెట్ల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ నుంచి జోగులాంబ అమ్మవారి ఆలయానికి ఈనెల 27వ తేదీ ఉదయం 5 గంటలకు నూతన మెట్రో బస్సు ప్రారంభించనున్నట్టు జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు పుణ్యక్షేత్రాల దర్శనం కోసం భక్తులకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ఉదయం 5 గంటలకు ఈ బస్సు షాపూర్‌నగర్, చింతల్, జగద్గిరిగుట్ట, బాలానగర్, జేబీఎస్ మీదుగా శ్రీజోగులాంబ ఆలయం, మంత్రాలయం దర్శనం చేసుకుని తిరిగి అదే రోజు రాత్రి 11 గంటలకు దుండిగల్ చేరుకుంటుందని తెలిపారు. టిక్కెట్ ధర పెద్దలకు రూ.1200లు, పిల్లలకు రూ. 600లుగా నిర్ణయించారు. టిఫిన్, భోజనం, దర్శనం టిక్కెట్ ఖర్చులను యాత్రికులే భరించాల్సి ఉంటుందన్నారు. 30-40 మంది భక్తుల ఉన్నట్లైతే మీ కాలనీ లేదా బస్తీకి ఈ ప్రత్యేక బస్సును పంపిస్తామని డీఎం తెలిపారు. అడ్వాన్స్ బుకింగ్ కోసం నంబర్ 9959226150, 9959615886ను సంప్రదించాలన్నారు.



రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేస్తున్న వైద్యులు


క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

జీడిమెట్ల,జూన్18 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డాక్టర్ చిగురుపాటి ప్రజ్ఞ అన్నారు. సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్‌లో బుధవారం గ్రాన్యూల్స్, ఏఐజీ, క్షత్రియ వనితా వికాస్‌ల ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిగురుపాటి ప్రజ్ఞ మాట్లాడుతూ, మహిళలు తప్పకుండా రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వనిత దాట్ల, ఇందుకూరి మోహన, సత్య, మాధురి, సుజాత, ప్రతిమ, శైలజ పాల్గొన్నారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

తండ్రి మందలించాడని బాలిక ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్ జూన్ 18 (ఆంధ్రజ్యోతి): తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురైన బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నారాయణపేట జిల్లా మక్తల్ మండలానికి చెందిన లింగప్ప జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ భార్య, కుమారుడు, కుమార్తెతో కలిసి జీడిమెట్ల పైపులైన్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. లింగప్ప కుమార్తె (14) జీడిమెట్ల గ్రామంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. బాలిక ప్రతిరోజూ సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి ఆలస్యంగా వస్తుండంతో తండ్రి ఎందుకు ఆలస్యమౌతోందని మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన బాలిక ఇంట్లోని ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుంది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు బాలికను వెంటనే కిందికి దించి సమీపంలోని ఆస్పత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే చనిపోయిందని ధ్రువీకరించారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో ఫిజియోథెరపీ విద్యార్థిని..



చల్లా ప్రీతి (ఫైల్)

పేట్‌బషీరాబాద్ జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఫిజియోథెరపీ చదువుతున్న ఓ విద్యార్థిని అనారోగ్య కారణాలతో హాస్టల్ గదిలో బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ చంద్రశేఖర్‌కాలనీకి చెందిన భూమయ్య కుమార్తె చల్లా ప్రీతి (22) మేడ్చల్ జిల్లా గౌడవెల్లిలోని యశోద ఇనిస్టిట్యూట్ లో ఫిజియోథెరపీ కోర్స్ రెండో సంవత్సరం చదువుతూ కొంపల్లిలోని ముకుంద వసతి గృహంలో ఉంటోంది. కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతున్న ప్రీతిని ఆమె తల్లిదండ్రులు నిజామాబాద్‌లోని ఆసుపత్రిలో చూపించి మంగళవారం కళాశాలకు వెళ్లాలని పంపించారు. బుధవారం ఉదయం బంధువులు, తల్లిదండ్రులు ప్రీతికి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడంతో ఇదే విషయాన్ని వారు వసతి గృహం నిర్వాహకులకు తెలియజేశారు. దీంతో నిర్వాహకులు గది దగ్గరికి వెళ్లి డోర్‌ను కొట్టగా తీయలేదు. దీంతో అనుమానం వచ్చి తలుపులను పగులగొట్టి చూడగా ప్రీతి ఉరివేసుకొని కనిపించింది. ఈ విషయాన్ని వసతి గృహ నిర్వాహకులు నిజామాబాద్ లో ఉంటున్న తల్లిదండ్రులకు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.



మురుగుతో నిండి ఉన్న బతుకమ్మ కుంట

దుర్వాసనకు కేరాఫ్‌గా బతుకమ్మ కుంట

పేట్‌బషీరాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డలోని బతుకమ్మ కుంట మురికి కూపంగా మారింది. దుర్వాస వస్తుండటంతో కుంట పక్కన ఉన్న రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ఎవ్వరూ ఇష్టపడటం లేదు. బతుకమ్మ కుంటను శుభ్రం చేయించి దుర్వాసన నుంచి విముక్తి కలిగించాలని స్థానికులు, ప్రయాణికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.